TGTEL/25/A4812

వాయిస్ ఆఫ్
వందే భారత్
Voice of Vande Bharath
తెలుగు దినపత్రిక

సంపుటి : 01| సంచిక : 91 | పేజీలు : 04| వెల: రూ.3/- తెలంగాణ గురువారం | అక్టోబర్ 29, 2026



రిజర్వేషన్లే భవిష్యత్ తరాలకు మనమిచ్చే ఆస్తి

- జనగణనలో ఓబీసీ కాలమ్ కోసం అసెంబ్లీలో తీర్మానం చేయాలి
- కేంద్రం అంగీకరించకపోతే రాష్ట్రంలో జనగణనను అడ్డుకోవాలి
- రిజర్వేషన్లు తొలగించేందుకు బీజేపీ కుట్ర
- ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల ఐక్య పోరాటాలకు పిలుపు
- హైదరాబాద్ ఓబీసీ డిక్లరేషన్ సభలో తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత

హైదరాబాద్, వాయిస్ ఆఫ్ వందే భారత్ : "భూములు, బంగారం ఉంటే ఒకటి రెండు తరాల వరకే ఉంటాయి.. కానీ భవిష్యత్ తరాలకు మనమిచ్చే అత్యంత ఆమూల్యమైన ఆస్తి రిజర్వేషన్లే" అని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. రాబోయే జాతీయ జనగణనలో ఓబీసీల కోసం ప్రత్యేక కాలమ్‌తో పాటు డ్రాప్‌డౌన్ బాక్స్‌ను చేర్చాలని డిమాండ్ చేశారు. ఆల్ ఇండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్, తెలంగాణ బీసీ రైట్స్ ఫోరమ్ సంయుక్త ఆధ్వర్యంలో బాగ్ లింగంపల్లిలోని ఆర్టీసీ కళ్యాణ మండపంలో బుధవారం 'హైదరాబాద్ ఓబీసీ డిక్లరేషన్ సభ' నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన కవిత మాట్లాడారు. తమిళనాడు ప్రభుత్వం మాదిరిగానే తెలంగాణ అసెంబ్లీలోనూ ఓబీసీ కాలమ్ కోసం ప్రత్యేకంగా తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని సీఎం రేవంత్ రెడ్డిని కవిత డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అందుకు అంగీకరించకపోతే తెలంగాణలో జనగణనను నిర్వహించకుండా అడ్డుకోవాలని, ఆ అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందన్నారు. ఓబీసీ కాలమ్ సాధన కోసం నవంబర్‌లో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఓబీసీ సంఘాలు నిర్వహించే ధర్నాలో పాల్గొంటామని ప్రకటించారు. గతంలో మహిళా బిల్లు కోసం పోరాడి సాధించినట్లే, ఇప్పుడు కేంద్రం మెడలు వంచి ఓబీసీ కాలమ్ సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

రైల్వే జీఎం కార్యాలయం వద్ద కాంగ్రెస్ మెరుపు ధర్నా!

ఢిల్లీ నిరసనకు ప్రత్యేక రైళ్లు నిరాకరించడంపై టీపీసీసీ ఆగ్రహం
కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా భారీ నినాదాలు
టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,
మంత్రి పొన్నం సహా పలువురు నేతల అరెస్ట్



పీల్చే గాలి, తాగే నీరు విషతుల్యం

- జవహర్ నగర్ డంపింగ్ యార్డ్‌పై ఈటల ఆగ్రహం
- ఘట్‌కేసర్‌లో ఈటల రాజేందర్ రెండో రోజు పాదయాత్రకు విశేష స్పందన
- మద్దతు తెలిపిన ప్రముఖ పర్యావరణవేత్త పురుషోత్తం రెడ్డి
- జవహర్ నగర్ డంప్ యార్డును తక్షణమే ఎత్తివేయాలి
- ఎన్జీటీ తీర్పును అమలు చేయాలని డిమాండ్
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల జీవితాలతో చెలగాటమాడొద్దు



రూ. 37 కోట్లతో 'గంగ కత్వ' కాలువకు మహర్దశ!

- ఏడో నిజాం కాలం నాటి కాలువ ఆధునీకరణకు జగ్గారెడ్డి, నిర్మల శ్రమ ఫలించింది
- 3,300 ఎకరాల ఆయకట్టుకు లబ్ధి..
- నవంబర్‌లో మంత్రుల చేతుల మీదుగా శంకుస్థాపన
- 2028 జూన్ నాటికి పనులు పూర్తి చేసి సీఎం రేవంత్ రెడ్డితో ప్రారంభోత్సవం



మూసీ ప్రాజెక్టు పేరిట రేవంత్ రెడ్డి లూటీఫికేషన్!

- పబ్లిక్ హియరింగ్‌ను ప్రైవేట్ హియరింగ్‌గా మార్చేశారు
- డీపీఆర్ లేకుండా రూ.లక్షా 50 వేల కోట్లకు ప్రాజెక్ట్ వ్యయం పెంపు
- ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్తే ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, నేతల అక్రమ అరెస్ట్
- పేదల ఇళ్లు కూల్చితే ఊరుకునేది లేదు.. అండగా బీఆర్ఎస్
- సుధీర్ రెడ్డి, దాసోజు శ్రవణ్ స్పష్టం



వాయిస్ ఆఫ్ Voice of Vande Bharath
వందే భారత్
VOICE OF VANDE BHARATH
గురువారం, అక్టోబర్ 29, 2026

మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి

జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి



హనుమకొండ, వాయిస్ ఆఫ్ వందేభారత్ : యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించాలని, మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని హనుమకొండ జిల్లా కలెక్టర్, జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ అధ్యక్షురాలు చాహత్ బాజ్‌పాయి పిలుపునిచ్చారు. 'నషా ముక్త్ భారత్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ హనుమకొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన భారీ అవగాహన ర్యాలీని ఆమె జెండా ఊపి ప్రారంభించి, స్వయంగా పాల్గొన్నారు. యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆవరణ నుంచి హనుమకొండ రెడ్‌క్రాస్ సొసైటీ కార్యాలయం వరకు ఈ ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా విద్యార్థులు, పాల్గొన్న వారితో కలెక్టర్ మాదకద్రవ్యాల వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు. డ్రగ్స్ అలవాటు కేవలం ఒక వ్యక్తి ఆరోగ్యాన్నే కాకుండా కుటుంబం, సమాజం, దేశ భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, సామాజిక సంస్థలు సమన్వయంతో పనిచేసి పిల్లలు మాదకద్రవ్యాల బారిన పడకుండా చూడాలని పిలుపునిచ్చారు. ర్యాలీ పొడవునా విద్యార్థులు, రెడ్‌క్రాస్ ప్రతినిధులు "మాదకద్రవ్యాలకు నో చెప్పండి – ఆరోగ్యకరమైన జీవితానికి అవును చెప్పండి", "డ్రగ్స్‌కు దూరంగా ఉండండి – దేశాభివృద్ధిలో భాగస్వాములు కండి" అంటూ చేసిన నినాదాలు ప్రజల్లో చైతన్యాన్ని నింపాయి. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పి. విజయచందర్ రెడ్డి, రాష్ట్ర పాలక మండలి సభ్యులు ఇ.వి. శ్రీనివాస్ రావు, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, జిల్లా పాలకవర్గ సభ్యులు పుల్లూరి వేణుగోపాల్, డాక్టర్ సి.హెచ్.సంధ్యారాణి, ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి, డాక్టర్ గొట్టిముక్కల శ్రీలక్ష్మి, పొన్నాల సంయుక్త, రెడ్‌క్రాస్ సిబ్బంది, యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పీల్చే గాలి, తాగే నీరు విషతుల్యం

- జవహర్ నగర్ డంపింగ్ యార్డ్‌పై ఈటల ఆగ్రహం
- ఘట్‌కేసర్‌లో ఈటల రాజేందర్ రెండో రోజు పాదయాత్రకు విశేష స్పందన
- మద్దతు తెలిపిన ప్రముఖ పర్యావరణవేత్త పురుషోత్తం రెడ్డి
- జవహర్ నగర్ డంప్ యార్డును తక్షణమే ఎత్తివేయాలి
- ఎన్జీటీ తీర్పును అమలు చేయాలని డిమాండ్
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల జీవితాలతో చెలగాటమాడొద్దు





ఘట్‌కేసర్, వాయిస్ ఆఫ్ వందే భారత్ : "మనం పీల్చే గాలి, తాగే నీరు బ్రతకడానికి ఉండాలి కానీ చావడానికి కాదు. కానీ ఇక్కడ ఈ రెండూ విషంగా మారి ప్రజల ప్రాణాలను తీస్తున్నాయి" అని బీజేపీ నాయకుడు ఈటల రాజేందర్, ప్రముఖ పర్యావరణవేత్త పురుషోత్తం రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ వల్ల స్థానికులు ఎదుర్కొంటున్న తీవ్ర పర్యావరణ, ఆరోగ్య సమస్యలను నిరసిస్తూ ఈటల రాజేందర్ చేపట్టిన పాదయాత్ర రెండో రోజు ఘట్‌కేసర్ మండల కేంద్రంలో కొనసాగింది.ఈ పాదయాత్రకు స్థానిక మెకానిక్ సంఘం, పారిశుద్ధ్య కార్మికులు, కళాశాల విద్యార్థులు, పెద్ద సంఖ్యలో మహిళలు, ప్రజలు ఘనస్వాగతం పలికి సంఘీభావం తెలిపారు. ఈ పాదయాత్రలో పాల్గొన్న పర్యావరణవేత్త పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ "పాతికేళ్ల క్రితమే జవహర్ నగర్ డంప్ యార్డ్‌కు వ్యతిరేకంగా నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ లో కేసు వేశామని, జస్టిస్ స్వతంత్ర కుమార్ ఈ డంప్ యార్డును ఎత్తివేయాలని తీర్పునిచ్చారని గుర్తుచేశారు. గార్బేజ్ నుంచి వచ్చే 'లీచెట్' (విషజలాలు) వల్ల భూగర్భ జలాలు కలుషితమై తాగే నీరు విషమవుతోందన్నారు. స్వచ్ఛమైన గాలి, నీరు పొందడం ప్రజల ప్రాథమిక హక్కు అని, దానిని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉందన్నారు. పాదయాత్ర అనంతరం నిర్వహించిన సమావేశంలో ఈటల రాజేందర్ మాట్లాడుతూ ప్రభుత్వం, కాంట్రాక్టర్ల కుమ్మక్కు వల్ల కోర్టు తీర్పులు పక్కదారి పడుతున్నాయని మండిపడ్డారు.

పరిష్కార మార్గాలు అన్వేషించాలి:

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. స్థానిక ఫ్యాక్టరీలు తమ రసాయన వ్యర్థాలను వాగుల్లో కలపడం వల్ల, డంప్ యార్డ్ మురుగుతో స్థానికులు నరకం చూస్తున్నారని బాధితులు తన వద్ద ఆవేదన వ్యక్తం చేశారని తెలిపారు. ఘట్‌కేసర్‌లో ఫ్లైఓవర్ లేకపోవడం వల్ల ప్రమాదాల్లో వందలాది మంది ప్రాణాలు కోల్పోయారని, నిధుల కొరత నెపంతో పనులు నిలిపివేయడం ప్రభుత్వ దరిద్రపు పాలనకు నిదర్శనమని విమర్శించారు. తక్షణమే ఫ్లైఓవర్ నిర్మాణం చేపట్టాలన్నారు. ఈ పాదయాత్రలో ఘట్‌కేసర్ డివిజన్ అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్, ఏనుగు సుదర్శన్ రెడ్డి సహా పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రిజర్వేషన్లే భవిష్యత్ తరాలకు మనమిచ్చే ఆస్తి

- జనగణనలో ఓబీసీ కాలమ్ కోసం అసెంబ్లీలో తీర్మానం చేయాలి
- కేంద్రం అంగీకరించకపోతే రాష్ట్రంలో జనగణనను అడ్డుకోవాలి
- రిజర్వేషన్లు తొలగించేందుకు బీజేపీ కుట్ర
- ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల ఐక్య పోరాటాలకు పిలుపు
- హైదరాబాద్ ఓబీసీ డిక్లరేషన్ సభలో తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత

హైదరాబాద్, వాయిస్ ఆఫ్ వందే భారత్ : "భూములు, బంగారం ఉంటే ఒకటి రెండు తరాల వరకే ఉంటాయి.. కానీ భవిష్యత్ తరాలకు మనమిచ్చే అత్యంత ఆమూల్యమైన ఆస్తి రిజర్వేషన్లే" అని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. రాబోయే జాతీయ జనగణనలో ఓబీసీల కోసం ప్రత్యేక కాలమ్‌తో పాటు డ్రాప్‌డౌన్ బాక్స్‌ను చేర్చాలని డిమాండ్ చేశారు. ఆల్ ఇండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్, తెలంగాణ బీసీ రైట్స్ ఫోరమ్ సంయుక్త ఆధ్వర్యంలో బాగ్ లింగంపల్లిలోని ఆర్టీసీ కళ్యాణ మండపంలో బుధవారం 'హైదరాబాద్ ఓబీసీ డిక్లరేషన్ సభ' నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన కవిత మాట్లాడారు. తమిళనాడు ప్రభుత్వం మాదిరిగానే తెలంగాణ అసెంబ్లీలోనూ ఓబీసీ కాలమ్ కోసం ప్రత్యేకంగా తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని సీఎం రేవంత్ రెడ్డిని కవిత డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అందుకు అంగీకరించకపోతే తెలంగాణలో జనగణనను నిర్వహించకుండా అడ్డుకోవాలని, ఆ అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందన్నారు. ఓబీసీ కాలమ్ సాధన కోసం నవంబర్‌లో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఓబీసీ సంఘాలు నిర్వహించే ధర్నాలో పాల్గొంటామని ప్రకటించారు. గతంలో మహిళా బిల్లు కోసం పోరాడి సాధించినట్లే, ఇప్పుడు కేంద్రం మెడలు వంచి ఓబీసీ కాలమ్ సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

• అఖిలపక్షాన్ని ఎందుకు తీసుకెళ్లలేదు?:

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లుపై ప్రభుత్వం మౌనం వహించడాన్ని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి 30 సార్లకు పైగా ఢిల్లీ వెళ్లినా అఖిలపక్షాన్ని మాత్రం తీసుకెళ్లలేదని ఆరోపించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి రిజర్వేషన్లంటే గిట్టదని, ఉన్న రిజర్వేషన్లను కూడా తొలగించేందుకు కుట్ర చేస్తోందని కవిత ఆందోళన వ్యక్తం చేశారు. ఓబీసీల లెక్క తేలితే జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వాల్సి వస్తుందనే కేంద్రం కాలమ్ పెట్టడం లేదన్నారు. ఈ హక్కులను కాపాడుకోవడానికి ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనార్టీలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. సభలో ఢిల్లీ యూనివర్సిటీ ప్రొఫెసర్, బీపీ మండల్ మనవడు సూరజ్ మండల్ మాట్లాడుతూ— ఓబీసీల హక్కుల కోసం ధైర్యంగా ముందుకు వచ్చిన కవిత



తెచ్చే సైక్లోన్‌తో ప్రధాని మోదీ అధికార పీఠం ఊడటం ఖాయమన్నారు. భవిష్యత్తులో కవిత తెలంగాణకు ముఖ్యమంత్రి కావడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు, పీఎంఓ వంటి కీలక స్థానాల్లో ఓబీసీలకు ప్రాతినిధ్యం లేకపోవడం విచారకరమన్నారు. ఈ కార్యక్రమంలో తమిళనాడు 'రైట్స్ ఆఫ్ ఓబీసీ' పార్టీ అధ్యక్షుడు తిరు రత్న సభాపతి, ఓబీసీ ఉద్యమ నాయకులు యెజ్జురప్ప, ధర్మేంద్ర కుశ్వాహ, ఉమేశ్ కొర్రం, గీతిక, సునీల్ వర్మ, రైజా బీబీ, బన్సీ లాల్, విశ్వజిత్ తదితరులు పాల్గొన్నారు.

• హైదరాబాద్ ఓబీసీ డిక్లరేషన్

దేశవ్యాప్త జనగణనలో ఓబీసీలకు ప్రత్యేక కాలమ్, ప్రతి కులానికి 'యూనిక్ కోడ్' కేటాయించాలి. విద్య, ఉద్యోగాలు, రాజకీయాల్లో జనాభా దామాషా ప్రకారం ఓబీసీలకు వాటా ఇవ్వాలి. రిజర్వేషన్లపై ఉన్న 50 శాతం సీలింగ్‌ను తక్షణమే ఎత్తివేయాలి. బీసీ, ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి. ప్రైవేట్ రంగంలోనూ రిజర్వేషన్లు అమలు చేయాలి. తెలంగాణలో 42 శాతం, మధ్యప్రదేశ్‌లో 27 శాతం బీసీ రిజర్వేషన్లను తక్షణమే వర్తింపజేయాలి.

నరసింహారెడ్డికి 'భేషజీ శిక్షా రత్న–2026' పురస్కారం

అభినందించిన కేయూ వీసీ ప్రొ.కె.ప్రతాప్ రెడ్డి



హనుమకొండ, వాయిస్ ఆఫ్ వందేభారత్ : కాకతీయ విశ్వవిద్యాలయం ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కళాశాల సీనియర్ ప్రొఫెసర్ వై. నరసింహారెడ్డిని ప్రతిష్ఠాత్మక జాతీయ పురస్కారం వరించింది. ఫార్మసీ విద్య, పరిశోధన రంగాల్లో ఆయన చేసిన విశేష సేవలకుగాను 'ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా' ఆయనకు 'భేషజీ శిక్షా రత్న – 2026' పురస్కారాన్ని ప్రదానం చేసింది. అక్టోబర్ 26న న్యూఢిల్లీలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చైర్మన్ చేతుల మీదుగా ప్రొఫెసర్ నరసింహారెడ్డి ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా కాకతీయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొ.కె.ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొ.వి.రామచంద్రం ఆయనను శాలువాతో సత్కరించి, హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ప్రొ. నరసింహారెడ్డికి ఈ గౌరవం దక్కడం కాకతీయ విశ్వవిద్యాలయానికి ఎంతో గర్వకారణమని, ఇది కేయూ కీర్తికిరీటంలో మరొక మైలురాయి అని వీసీ వ్యాఖ్యానించారు. దాదాపు 30 సంవత్సరాల సుదీర్ఘ బోధనా, పరిశోధనా అనుభవం కలిగి ఉన్నారు. ఇప్పటివరకు 180 పరిశోధనా పత్రాలను అంతర్జాతీయ, జాతీయ జర్నల్స్‌లో ప్రచురించగా, 4 పేటెంట్లను సాధించారు. నాలుగు ప్రముఖ పుస్తకాలను కూడా రచించారు. 40 మంది పీహెచ్‌డీ పరిశోధకులకు విజయవంతంగా మార్గదర్శకత్వం వహించారు. విశ్వవిద్యాలయంలో డీన్‌గా, యూనివర్సిటీ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్‌గా, బోర్డ్ ఆఫ్ స్టడీస్ ఛైర్‌పర్సన్‌గా పలు కీలక బాధ్యతలు నిర్వర్తించి విద్యాభివృద్ధికి కృషి చేశారు. ఈ ప్రతిష్ఠాత్మక అవార్డు సాధించిన సందర్భంగా విశ్వవిద్యాలయ అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, పరిశోధక విద్యార్థులు ప్రొ.వై.నరసింహారెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

వాయిస్ ఆఫ్ Voice of Vande Bharath
వందే భారత్
VOICE OF VANDE BHARATH
గురువారం, అక్టోబర్ 29, 2026

రూ. 37 కోట్లతో ‘గంగ కత్వ’ కాలువకు మహర్దశ!

- ఏడో నిజాం కాలం నాటి కాలువ ఆధునీకరణకు జగ్గారెడ్డి, నిర్మల శ్రమ ఫలించింది
- 3,300 ఎకరాల ఆయకట్టుకు లభ్ధి..
- నవంబర్‌లో మంత్రుల చేతుల మీదుగా శంకుస్థాపన
- 2028 జూన్ నాటికి పనులు పూర్తి చేసి సీఎం రేవంత్ రెడ్డితో ప్రారంభోత్సవం
- గంగ కత్వ కాలువను పరిశీలించి, సరదాగా ఈత కొట్టిన జగ్గారెడ్డి



సదాశివపేట, వాయిస్ ఆఫ్ వందే భారత్ : ఏడో నిజాం పాలన కాలంలో నిర్మించిన చారిత్రాత్మక ‘గంగ కత్వ’ కాలువ పునర్నిర్మాణానికి, ఆధునీకరణకు రూ. 37 కోట్ల నిధులు మంజూరయ్యాయి. మాజీ ఎమ్మెల్యే టి.జగ్గారెడ్డి, ఆయన సతీమణి నిర్మల ప్రత్యేక చొరవతో మంజూరైన ఈ నిధులతో సదాశివపేట పరిసర ప్రాంతాల ఆయకట్టు రైతులకు త్వరలోనే మహర్దశ పట్టనుంది. రూ.37 కోట్లు మంజూరైన నేపథ్యంలో సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం సూరారం గ్రామంలోని గంగకత్వ ప్రాజెక్టును జగ్గారెడ్డి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం సాగునీటి శాఖ అధికారులు, ఆయకట్టు గ్రామాల రైతులు, స్థానిక నాయకులతో కలిసి సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన సరదాగా గంగ కత్వ కాలువలో డ్రైవ్ చేసి ఈత కొట్టడం స్థానికులను, కార్యకర్తలను ఆకట్టుకుంది.

11 గ్రామాలు.. 3,300 ఎకరాలకు సాగునీరు

సమీక్ష అనంతరం జగ్గారెడ్డి విలేకరులతో మాట్లాడుతూ— “గంగకత్వ కాలువ పరిధిలోని 11 గ్రామాల్లో 3,300 ఎకరాల ఆయకట్టుకు సమర్థవంతంగా సాగునీరు అందించడమే తమ లక్ష్యమన్నారు. సదాశివపేట మండలంలో 16 కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న ఈ కాలువకు 28 చెరువులు అనుసంధానమై ఉన్నాయి. రెండేళ్ల క్రితమే నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లి, అధికారులతో పలుమార్లు సమీక్షలు జరిపాను. తాను ప్రస్తుతం ఎమ్మెల్యేగా లేకపోయినప్పటికీ రైతుల ప్రయోజనాలే ధ్యేయంగా నిధులు సాధించాను” అని స్పష్టం చేశారు. నిధులు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర్ రాజనర్సింహా, వివేక్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

దీపావళి తర్వాత శంకుస్థాపన.. 2028 జూన్‌కల్లా పూర్తి!

ప్రారంభోత్సవం: నవంబర్ నెలలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర్ రాజనర్సింహా, వివేక్ చేతుల మీదుగా పనులకు శంకుస్థాపన చేస్తామని తెలిపారు. డిసెంబర్‌లోపు టెండర్ల ప్రక్రియ పూర్తిచేసి, 2028 జూన్ నాటికి పనులన్నీ పూర్తి చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ప్రారంభోత్సవం చేయిస్తామన్నారు. కాంట్రాక్టర్ల లాభాల కోసం కాకుండా, రైతుల అవసరాలే ప్రామాణికంగా పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కాలువ లైనింగ్, సిమెంట్ కాంక్రీట్ గోడలు, తూముల పునరుద్ధరణ, వంతెనల వెడల్పు పెంపు పనులను త్వరితగతిన చేపట్టాలని సూచించారు.

7 చెక్ డ్యామ్‌ల నిర్మాణానికి ప్రతిపాదనలు

వికారాబాద్ జిల్లా మర్పల్లి నుంచి వచ్చే వాగుపై గంగకత్వకు నీటి ప్రవాహం పెంచేందుకు వీలుగా అదనంగా 7 చోట్ల చెక్ డ్యామ్‌ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రాజెక్టులో 6 నుంచి 7 అడుగుల పూడిక తొలగింపునకు ఉన్న సాంకేతిక సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని అధికారులను కోరారు. చందాపూర్, పొట్పల్లి, యెన్కేపల్లి, ఆత్మకూరు, అంకెన్‌పల్లి గ్రామాల రైతులు తమ పరిధిలోని కాలువల లీకేజీలు, గట్ల బలహీనత వంటి సమస్యలను జగ్గారెడ్డి దృష్టికి తేగా, తక్షణమే అంచనాలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సాగునీటి శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

ముమ్మరంగా ఎమ్మెల్సీ ఓటర్ల ఎన్‌రోల్‌మెంట్

దాస్యం ఆదేశాలతో ఇంటింటికీ తిరిగి దరఖాస్తుల సేకరణ

డివిజన్ అధ్యక్షుడు పున్నం చందర్ ఆధ్వర్యంలో కార్యక్రమం



హనుమకొండ, వాయిస్ ఆఫ్ వందే భారత్ : రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికలను పురస్కరించుకుని 5వ డివిజన్‌లో ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని బుధవారం అత్యంత ముమ్మరంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ సూచనల మేరకు, 5వ డివిజన్ అధ్యక్షుడు పున్నం చందర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. డివిజన్ ఇన్‌చార్జ్ కుసుమ లక్ష్మీనారాయణ ముఖ్యఅతిథిగా హాజరై నేతృత్వం వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు డివిజన్‌లోని ప్రతి ఇంటికీ తిరుగుతూ ఎమ్మెల్సీ ఓటర్ నమోదు ఫారాలను సేకరించారు. అర్హులైన పట్టభద్రులు, ఉపాధ్యాయులు ప్రతి ఒక్కరూ తమ ఓటును నమోదు చేసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ వైస్ ప్రెసిడెంట్ పండగ సాగర్, దాసరి సమ్మన్న, అరవింద నారాయణ, గిరి రాజు, తాడిశెట్టి మహేష్, ప్రభాకర్, తాడిశెట్టి అనిల్, రాము, మహేందర్, సోషల్ మీడియా ప్రతినిధి విశాల్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

మామ, అత్తపై అల్లుడు రోకలి బండతో దాడి!

- బాధితుడికి చేయి విరిగి తీవ్ర గాయాలు, అత్త పరిస్థితి విషమం
- అల్లుడు ప్రశాంత్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి
- బాధితుడు బద్దుల గట్టయ్య ఆవేదన



హనుమకొండ, వాయిస్ ఆఫ్ వందే భారత్ : కన్న కూతురిని ఇచ్చి కట్టబెడితే.. అదనపు కట్నం వేధింపులకు తోడు, ఏకంగా అత్తామామలపైనే రోకలి కర్రతో దాడికి తెగబడ్డాడో అల్లుడు. ఈ ఘాతకంలో మామ చేయి విరగగా, అత్త తీవ్రంగా గాయపడింది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం... హసన్ పర్తి మండలం జయగిరి గ్రామానికి చెందిన రేణుకుంట్ల ప్రశాంత్ కు 2023లో హనుమకొండకు చెందిన బద్దుల గట్టయ్య తన కూతురు దీప్తిని ఇచ్చి వివాహం జరిపించారు. అయితే, పెళ్లయిన కొద్ది నెలల నుంచే అదనపు కట్నం తెవాలని, అనుమానంతో ప్రశాంత్ దీప్తిని శారీరకంగా, మానసికంగా వేధించడం మొదలుపెట్టాడు. భర్త వేధింపులు తాళలేక నెల రోజుల క్రితం దీప్తి పుట్టింటికి వచ్చేసింది. ఈ క్రమంలో అక్టోబర్ 26న ఉదయం సుమారు 5:50 గంటల ప్రాంతంలో ప్రశాంత్ అత్తవారింటికి వచ్చాడు. తలుపు కొట్టడంతో మామ గట్టయ్య తలుపు తీశాడు. వెంటనే ప్రశాంత్ బూతులు తిడుతూ, ఇంట్లోకి జొరబడి వెంట తెచ్చుకున్న రోకలి కర్రతో మామ గట్టయ్య, అత్తపై విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డాడు. ఈ దాడిలో గట్టయ్య కుడి చేయి విరిగిపోగా, ఆయన భార్యకు తీవ్ర గాయాలయ్యాయి. అల్లుడు ప్రశాంత్, అతని కుటుంబ సభ్యుల వల్ల తమ కుటుంబానికి తీవ్ర ప్రాణహాని ఉందని బాధితుడు గట్టయ్య ఆందోళన వ్యక్తం చేశారు. దాడి ఘటనపై వెంటనే కేయూసీ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. పోలీసులు సమగ్ర విచారణ జరిపి, ఉన్మాదిలా ప్రవర్తించిన ప్రశాంత్‌పై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని బాధితుడు పోలీసులను కోరారు.



బాలల రక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత

- కోఆపరేటివ్ ట్రిబ్యునల్ ఛైర్మన్, జిల్లా న్యాయమూర్తి పి.నారాయణ బాబు
- మామునూరు గురుకులంలో వినూత్నంగా ‘సురక్షిత్ బచ్పన్ అభియాన్’



వరంగల్, వాయిస్ ఆఫ్ వందే భారత్ : బాలల హక్కుల పరిరక్షణ, వారిపై జరిగే నేరాల నివారణలో చట్టాల పాత్ర అత్యంత కీలకమైనదని, సురక్షితమైన సమాజ నిర్మాణం ప్రతీ ఒక్కరి బాధ్యత అని వరంగల్ జిల్లా న్యాయమూర్తి, కోఆపరేటివ్ ట్రిబ్యునల్ ఛైర్మన్ పి.నారాయణ బాబు పిలుపునిచ్చారు. ‘సురక్షిత్ బచ్పన్ అభియాన్’ కార్యక్రమంలో భాగంగా వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కందుకూరి పూజ అధ్యక్షతన మామునూరులోని మహాత్మా జ్యోతిబా ఫూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాసంస్థలో బాలల రక్షణ, భద్రతపై శుక్రవారం ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా న్యాయమూర్తి నారాయణ బాబు మాట్లాడుతూ— రాజ్యాంగం కల్పించిన హక్కులను పరిరక్షించడంలో పాఠశాలలు, తల్లిదండ్రులు, సమాజం కలిసికట్టుగా పని చేయాలన్నారు. విద్యార్థులకు ఎలాంటి వేధింపులు, బెదిరింపులు లేదా అనుచిత ప్రవర్తన ఎదురైనా భయపడకుండా వెంటనే ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు తెలియజేయాలని సూచించారు. పాఠశాలల్లో సురక్షిత వాతావరణాన్ని కల్పించినప్పుడే వారి భవిష్యత్తుకు బలమైన పునాది పడుతుందని చెప్పారు. కార్యక్రమ అధ్యక్షుడు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కందుకూరి పూజ మాట్లాడుతూ విద్యార్థులకు పోక్సో (POCSO) చట్టం–2012, న్యాయ సహాయం, బాలల హక్కులపై అవగాహన కల్పించారు. లైంగిక వేధింపులు లేదా దాడులు ఎదురైనప్పుడు మౌనంగా ఉండకూడదని, వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని స్పష్టం చేశారు. బాధిత బాలలకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచితంగా చట్టపరమైన సహాయం అందిస్తామని తెలిపారు. బాల్య వివాహాలు, మానవ అక్రమ రవాణా, వేధింపులు వంటి సమస్యల నిర్మూలనలో విద్యార్థులు చురుకైన పాత్ర పోషించాలని ఆమె పిలుపునిచ్చారు. మహిళలు, బాలల అక్రమ రవాణా నిరోధక విభాగం సబ్ ఇన్‌స్పెక్టర్ రామారావు మాట్లాడుతూ— అపరిచిత వ్యక్తులు ఉద్యోగాలు లేదా ఇతర అవకాశాల పేరుతో చూపే ప్రలోభాలకు లోనుకావద్దని విద్యార్థులకు హెచ్చరించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా పరిస్థితులు కనిపిస్తే వెంటనే తల్లిదండ్రులకు, పోలీసులకు సమాచారం అందించాలన్నారు. షీ–టీమ్స్ మరియు యాంటీ–ట్రాఫికింగ్ బృందాలు విద్యార్థులకు స్వీయ రక్షణ, అనుచిత ప్రవర్తనను గుర్తించడంపై ఆచరణాత్మక అవగాహన కల్పించాయి. ఈ అవగాహన కార్యక్రమంలో న్యాయ సేవాధికార సంస్థ డిఫెన్స్ న్యాయవాది పి.శ్రీనివాస రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రావు, మామునూరు ఎస్ఐ హరి శంకర్, బాలల అక్రమ రవాణా నిరోధక విభాగం ఎస్ఐ సుధాకర్, షీ–టీమ్ ఎస్ఐ ఆర్.రామారావు సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

4

వాయిస్ ఆఫ్ Voice of Vande Bharath
వందే భారత్

VOICE OF
VANDE BHARATH

గురువారం, అక్టోబర్ 29, 2026

బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధిగా కనుకుంట్ల రంజిత్ కుమార్

పార్టీ అగ్రనాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు

30 ఏళ్ల సేవలకు దక్కిన గుర్తింపుగా కనుకుంట్ల హర్షం

వరంగల్ జిల్లా బీజేపీ శ్రేణుల్లో ఉత్సాహం



వరంగల్, వాయిస్ ఆఫ్ వందే భారత్ : భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధిగా వరంగల్ జిల్లాకు చెందిన సీనియర్ నాయకుడు కనుకుంట్ల రంజిత్ కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ నాయకత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో ఆయనపై ఈ కీలక బాధ్యతను అప్పగించారు. తన నియామకం పట్ల కనుకుంట్ల రంజిత్ కుమార్ హర్షం వ్యక్తం చేస్తూ, తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గంధమల్ల ఆనంద్ గౌడ్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా రంజిత్ కుమార్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా భారతీయ జనతా పార్టీ క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా, పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి నిరంతరం పనిచేస్తున్నట్లు తెలిపారు. తన సుదీర్ఘకాల సేవలను, నిబద్ధతను గుర్తించి ఈ ఉన్నతమైన బాధ్యతను కట్టబెట్టడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఓబీసీ మోర్చాను మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడతానని స్పష్టం చేశారు. నాయకత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, సమర్థవంతంగా పనిచేస్తూ వరంగల్ జిల్లాలో బీజేపీ విజయకేతనం ఎగరేసేందుకు నిరంతరం శ్రమిస్తానని పునరుద్ఘాటించారు. రంజిత్ కుమార్ నియామకం పట్ల వరంగల్ జిల్లా బీజేపీ శ్రేణులు, ఓబీసీ మోర్చా నాయకులు, కార్యకర్తలు తీవ్ర హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

రైల్వే జీఎం కార్యాలయం వద్ద కాంగ్రెస్ మెరుపు ధర్నా!

- **ఢిల్లీ నిరసనకు ప్రత్యేక రైళ్లు నిరాకరించడంపై టీపీసీసీ ఆగ్రహం**
- **కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా భారీ నినాదాలు**
- **టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం సహా పలువురు నేతల అరెస్ట్**



హైదరాబాద్, వాయిస్ ఆఫ్ వందే భారత్ : ఢిల్లీలో నిర్వహించ తలపెట్టిన కాంగ్రెస్ పార్టీ నిరసన కార్యక్రమానికి ప్రత్యేక రైళ్లు కేటాయించకపోవడాన్ని నిరసిస్తూ సికింద్రాబాద్‌లోని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ కార్యాలయం వద్ద కాంగ్రెస్ శ్రేణులు మెరుపు ధర్నాకు దిగాయి. దీంతో రైల్వే నిలయం పరిసర ప్రాంతాల్లో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. నవంబర్ 1న ఢిల్లీలో కాంగ్రెస్ అధిష్టానం పిలుపునిచ్చిన నిరసన కార్యక్రమానికి తెలంగాణ నుంచి వేలాది మంది నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లేందుకు వీలుగా హైదరాబాద్ నుంచి ప్రత్యేక రైళ్లు కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ రైల్వే శాఖను అభ్యర్థించింది. అయితే, రైల్వే అధికారుల నుంచి ఎలాంటి సానుకూల స్పందన రాకపోవడంతో ఆగ్రహించిన నేతలు జీఎం ఆఫీస్ ముందు ఆందోళనకు దిగారు. ధర్నాలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. ఢిల్లీ నిరసనకు తెలంగాణ నుంచి కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలి రాకుండా ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాలు కుట్రపూరితంగా రైళ్లను అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై నినాదాలతో హోరెత్తించారు. జీఎం కార్యాలయం నుంచి రైల్వే స్టేషన్ వైపు దూసుకెళ్లిన కాంగ్రెస్ నాయకులు అక్కడ కూడా ధర్నా కొనసాగించడంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. నిరసనకారులను చెదరగొట్టేందుకు ప్రయత్నించడంతో కాసేపు తోపులాట జరిగి ఉద్రిక్తతకు దారితీసింది. అనంతరం ఆందోళన బాట పట్టిన టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు నవీన్ యాదవ్, శ్రీ గణేశ్, ఎంపీ రఘురామ్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు మోత రోహిత్, దీపక్ జాన్ సహా పలువురు కార్పొరేషన్ చైర్మన్లు, ముఖ్య నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు.



మూసీ ప్రాజెక్టు పేరిట రేవంత్ రెడ్డి లూటీఫికేషన్!

- **పబ్లిక్ హియరింగ్‌ను ప్రైవేట్ హియరింగ్‌గా మార్చేశారు**
- **డీపీఆర్ లేకుండా రూ.లక్షా 50 వేల కోట్లకు ప్రాజెక్ట్ వ్యయం పెంపు**
- **ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్తే ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, నేతల అక్రమ అరెస్ట్**
- **పేదల ఇళ్లు కూల్చితే ఊరుకునేది లేదు.. అండగా బీఆర్ఎస్**
- **సుధీర్ రెడ్డి, దాసోజు శ్రవణ్ స్పష్టం**

హైదరాబాద్, వాయిస్ ఆఫ్ వందే భారత్ : మూసీ పునరుద్ధరణ ప్రాజెక్టు పేరిట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేల కోట్ల రూపాయల దోపిడీకి తెరలేపారని, ఇది మూసీ బ్యూటిఫికేషన్ కాదని 'లూటీఫికేషన్' అని బీఆర్ఎస్ ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పబ్లిక్ హియరింగ్ పేరిట నాటకాలాడుతూ, ప్రజల గొంతు నొక్కేలా రేవంత్ ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ నేతలు బొల్లం మల్లయ్య యాదవ్, ఉపేంద్ర చారి, కురువ విజయ్ కుమార్, మహేష్ యాదవ్‌లతో కలిసి వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ "మూసీ ప్రక్షాళనకు బీఆర్ఎస్ వ్యతిరేకం కాదు, కానీ రేవంత్ రెడ్డి చేస్తున్న వ్యాపార ధోరణిని, దోపిడీని మాత్రమే వ్యతిరేకిస్తున్నాం. కేసీఆర్ హయాంలో ఎవరికి నష్టం జరగకుండా రూ. 25 వేల కోట్లతో ప్రాజెక్టుకు ప్రణాళికలు రూపొందించాం. అప్పట్లో బఫర్ జోన్‌లో 10 వేల గృహాలు ఉన్నందున పేదల ఇళ్లను కూల్చడానికి కేసీఆర్ ఒప్పుకోలేదు. ఎలివేటెడ్ కారిడార్ (ఆప్షన్-బి) ద్వారా ముందుకు వెళ్లాలని భావించాం. కానీ రేవంత్ రెడ్డి మాత్రం ఎలాంటి డీపీఆర్, అంచనాలు లేకుండా ప్రాజెక్ట్ వ్యయాన్ని రూ. 50 వేల కోట్ల నుంచి రూ. లక్షా 50 వేల కోట్లకు పెంచేశారు. 50 మీటర్ల బఫర్ జోన్‌ను 500 మీటర్లకు ఎలా పెంచుతారు?" అని ప్రశ్నించారు. ప్రజల తరఫున మాట్లాడేందుకు ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లిన తమను పోలీసులు దుర్మార్గంగా అరెస్టు చేశారని, రేవంత్ రెడ్డి తన అరాచక పాలనను మానుకోవాలని హెచ్చరించారు. "మల్లన్న సాగర్ నుంచి నీళ్లు తెస్తామంటున్న సీఎం, కన్నేపల్లి/మేడిగడ్డ నుంచి నీటిని ఎందుకు ఎత్తిపోయడం లేదు? కేసీఆర్‌కు మంచి పేరు వస్తుందనే భయంతోనే రైతులు, ప్రజలు ఇబ్బంది పడుతున్నా పట్టించుకోవడం లేదు" అని విమర్శించారు. ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ మాట్లాడుతూ ప్రజాభిప్రాయ సేకరణ రేవంత్ రెడ్డి సొంత ఇంటి వ్యవహారమా అని నిలదీశారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కు రెడ్ కార్పెట్ పరిచి స్వాగతం పలికి, మూసీ పారే నియోజకవర్గ ఎమ్మెల్యే అయిన సుధీర్ రెడ్డిని ఎందుకు అడ్డుకున్నారని ప్రశ్నించారు. రూ.7,300 కోట్ల ఆసియా అభివృద్ధి బ్యాంక్ రుణం, టెండర్లలో 30 శాతం కమిషన్లు కొట్టేయడానికే రేవంత్ రెడ్డి తాపత్రయపడుతున్నారని ఆరోపించారు. ఆదానీ, మేఘా వంటి సంస్థలకు కట్టబెట్టేందుకే అమరావతికి గ్రాఫిక్స్ వేసిన 'మెయిన్ హార్ట్' సంస్థకు మూసీ డిజైన్లు అప్పగించారని విమర్శించారు. "రాష్ట్రం కరువుతో, తాగునీటి ఎద్దడితో అల్లాడుతుంటే, అన్నం పెట్టమంటే పెదవులకు లిప్‌స్టిక్ పూసినట్టు రేవంత్ రెడ్డి మూసీకి రంగులు వేస్తున్నారు. కరువు నివారణను పక్కనపెట్టి రియల్ ఎస్టేట్ స్వలాభం కోసం పనిచేస్తున్నారు" అని తీవ్రంగా మండిపడ్డారు. ఎన్ని నిర్బంధాలు ప్రయోగించినా, పేదల ఇళ్లకు నష్టం జరగకుండా రేవంత్ రెడ్డి దోపిడీని బీఆర్ఎస్ పార్టీ చివరివరకు అడ్డుకుంటుందని నేతలు స్పష్టం చేశారు.



టీబీ రహిత హైదరాబాద్ లక్ష్యంగా 'జోష్'

- **కలెక్టరేట్‌లో 'టీబీ ముక్త్ భారత్ అభియాన్' సమన్వయ కమిటీ సమావేశం**
- **టీబీ నిర్మూలనకు సమష్టిగా కృషి చేయాలి**
- **అదనపు కలెక్టర్ జితేందర్ రెడ్డి**
- **యువత, ఎన్‌సీసీ క్యాడెట్ల భాగస్వామ్యంతో అవగాహన బృందాల ఏర్పాటు**



హైదరాబాద్, వాయిస్ ఆఫ్ వందే భారత్ : హైదరాబాద్ జిల్లాను క్షయ వ్యాధి రహితంగా తీర్చిదిద్దేందుకు అన్ని ప్రభుత్వ శాఖలు, విద్యాసంస్థలు, యువజన సంఘాలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని హైదరాబాద్ అదనపు కలెక్టర్ జి.జితేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. జాతీయ క్షయవ్యాధి నిర్మూలన కార్యక్రమం ఆధ్వర్యంలో 'జోష్'–టీబీ ముక్త్ భారత్ అభియాన్‌పై జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశం హైదరాబాద్ కలెక్టరేట్‌లో నిర్వహించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆలా ఆదేశాల మేరకు జరిగిన ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, జిల్లా క్షయవ్యాధి నియంత్రణ అధికారి డాక్టర్ జి.యాదగిరి, వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జితేందర్ రెడ్డి మాట్లాడుతూ—— సమాజంలో టీబీ పట్ల ఉన్న అపోహలు, వివక్షను రూపుమాపి, అనుమానితులను ముందస్తుగానే గుర్తించడం ప్రధాన లక్ష్యమన్నారు. మై భారత్ వలంటీర్లు, ఎన్‌సీసీ క్యాడెట్లతో ప్రత్యేక హెల్త్ స్క్వాడ్‌లను రంగంలోకి దించుతున్నట్లు తెలిపారు. టీబీ లక్షణాలున్న వారిని గుర్తించి వెంటనే సమీప ఆరోగ్య కేంద్రాలకు పంపడం, వారిచేత నిరంతరాయంగా మందులు వాడేలా చూడటంలో ఈ బృందాలు కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు. 'నిక్షయ్ మిత్ర' పథకం ద్వారా రోగులకు పోషకాహార సహకారాన్ని అందించి ప్రజలను ఈ పోరాటంలో భాగస్వాములను చేయాలని పిలుపునిచ్చారు. టీబీ ముక్త్ హైదరాబాద్ సాధనే ధ్యేయంగా జిల్లా యంత్రాంగం నిబద్ధతతో పనిచేస్తుందని అధికారులు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లాలోని వైద్య కళాశాలల ప్రతినిధులు, మై భారత్ యువజన అధికారులు, ఎన్సీసీ అధికారులు, వివిధ శాఖల ప్రోగ్రామ్ ఆఫీసర్లు, సీనియర్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్లు, వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మంత్రి పొంగులేటికి జన్మదిన శుభాకాంక్షల వెల్లువ

సచివాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే నాయిని, డీసీసీ అధ్యక్షుడు ఇనగాల

హైదరాబాద్, వాయిస్ ఆఫ్ వందేభారత్ : తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రాం రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వారు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.